నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 11, జూన్ 2024 పేజీలు - 8


# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలు వరంగల్-ఖమ్మం-నల్గొండ మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల అనంతరం తిరిగి ఈ సోమవారం ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల వద్ద నుండి వారి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. రెండున్నర నెలల తర్వాత తిరిగి నిర్వహించిన ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్‌కు పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు వచ్చి వారి సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. ఈ ఫిర్యాదులను స్వీకరిస్తూ అధికారులతో మాట్లాడుతూ కొన్ని ఫిర్యాదులకు అక్కడికక్కడే అధికారులను తన వద్దకు పిలిపించుకొని పరిష్కార మార్గం చేయగా, మరికొన్ని పరిశీలించి, విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నాటి ప్రజావాణి దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలతో పాటు విద్య, ఉద్యోగం, ఉపాధి, భూమి సంబంధిత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి పూర్ణ చంద్ర, డిఆర్ఓ రాజ్యలక్ష్మీతో పాటు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటిని వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ జిల్లా బ్యూరో**



ఈ నెల 12న పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న దృష్ట్యా అందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు దుస్తుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలల్లో తాగునీరు. టాయిలెట్లు, ఎలక్ట్రికల్ వంటి మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగిందని వీటన్నింటిని జాప్యం లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మిషన్ భగీరథ ఈడి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# శ్రీ శ్లోక స్కూల్ విద్యాసంస్థ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జైవీర్


వివరాలు 8లో


# ప్రతి అర్జీని పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

కలెక్టరేట్, చివ్వెంల మేజర్ న్యూస్ః గ్రీవెన్స్‌డేలో వచ్చే ప్రతి ధరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్‌పిసీఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూధన్ రాజుతో కలిసి పాల్గొని ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను అధికారులు జాగ్రత్తంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. సూర్యాపేట పట్టణ పరిధిలో గల ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు ఇళ్లను అప్పగించుటకు 10 టీమ్ లను ఏర్పాటు చేసి సత్వరమే సమస్యని పరిష్కరించి లబ్దిదారులకు ఇళ్లు అప్పగించాలని సూర్యాపేట డిఆర్‌డిఓ వేణుమాధవ్‌ని ఆదేశించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా పనులు పూర్తి అయిన అమ్మ ఆదర్శ పాఠశాలలను స్థానిక ఎమ్మెల్యేచే ప్రారంభించి విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు వారిచే ఇప్పించవలసిందిగా ఆర్డీఓలను డిఈఓకు ఎంపిడీఓలకు, ఎంఈఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీ వేణుమాధవ్, డిఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ కోటాచలం, డిటిడిఓ శంకర్, డిడబ్ల్యూఓ వెంకట రమణ, సుదర్శన్ రెడ్డి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లిఫ్టల నిర్వహణలో రైతులపై భారం తగ్గిస్తాం

### చివరి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

### భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్

కోదాడ, మేజర్ న్యూస్ : సాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్టల నిర్వహణలో రైతులపై భారం తగ్గిస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌పై పట్టణంలో పలు శాఖల అధికారులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో 54 లిఫ్టలు ఉన్నాయన్నారు. వీటిని పూర్తిస్థాయిలో పనిచేసేలా తీర్చిదిద్దుతామన్నారు. లిఫ్టల నిర్వహణలో రైతులపై భారం తగ్గేలా చూస్తామన్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమిస్తామన్నారు. చివరి ఎకరాకు నీరందేలా లిఫ్టలను తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులదే భాధ్యత అన్నారు. కొత్త లిఫ్టలకు రైతులు సహకరిస్తే ఏర్పాటు చేయించేలా చూస్తామన్నారు. కలెక్టర్ వెంకట్రావు, ఎమ్మెల్యే పద్మావతి, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్ ఈ నర్సింహారావు, ఇఇలు సత్యనారాయణ,




శ్రీనివాసరావు, ఆర్డీఓలు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# అందని రుణం... సాగు భారం

### ఖరారు కానీ వార్షిక ప్రణాళిక

### రుణమాఫీపైనే ఆశలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః వానాకాలం సీజన ప్రారంభమైంది, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి చేతిలో చిల్లిగవ్వ లేదు జిల్లా వార్షిక ప్రణాళిక ఇంకా ఖరారు కాలేదు రుణమాఫీ అవుతుందనే కారణంతో రైతులు బ్యాంకులకు వెళ్లడం పాత బాకీ చెల్లించి తిరిగి రుణం పొందితే రుణమాఫీ అవుతుందో లేదో అనే అయోమయం. చాలా మంది రైతులు గతంలో తీసుకున్న రుణాలను చెల్లించలేదు. కొంత మంది రైతులు రుణాలు పునరుద్ధరిస్తున్నారే తప్ప చేతికి రుణసాయం అందకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తుంది. జిల్లాలో ఏటా వార్షిక రుణ ప్రణాళికలో లక్ష్యం భారీగా నిర్ణయించుకున్న రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు అనేక నిబంధనలు అమలు చేస్తుండటంతో లక్ష్యం భారీగా నిర్ణయించుకున్న రుణాలు ఇవ్వడల్లో బ్యాంకులు అనేక నిబంధనలు అమలు చేస్తుండటంతో లక్ష్యం భారీగా నిర్ణయించుకున్న రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు అనేక నిబంధనలు అమలు చేస్తుండటంతో లక్ష్యం మేరకు రుణాలు పొందలేకపోతున్నారు. కొన్ని బ్యాంకులు లక్ష్యానికి మించి రుణాలిస్తుంటే మరికొన్ని బ్యాంకులు రుణ ప్రణాళికను పట్టించుకొవడం లేదు. రుణమాఫీ కారణంగా రుణాలను పునరుద్ధరణ చేసుకునేందుకు రైతులు ముందుకు రావడం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు.


మిగతా 2లో

# గ్రామ పంచాయతీ నోటీసుకు వ్యాల్యూ ఉందా?


## 15 రోజుల్లో రెండు నోటీసులు...

## అధికారుల లోపమా, పైరవీ దారుల ఫలితమా..

## అంతా తెలిసిన ఎంక్వయిరీలో ఎందుకు లోపం..

## మూడు నాలుగు డిపార్మెంట్లు మోసం చేసిన వారిపై ఎంక్వయిరీ అనేది లేదా?

## జిల్లా మెజిస్ట్రేట్‌కి ఇంకా విషయం తెలియదా?


గ్రామపంచాయతీ కార్యాలయం :: చింతలపాలెం
నోటీసు నెం. 01/2024
తేది : 06.06.2024
తేది : 26.05.2024
Received by

చింతలపాలెం, మేజర్‌న్యూస్ : చింతలపాలెం గ్రామపంచాయతీ పరిధిలోగల సీత మెమోరియాల్ స్కూల్ సెకండ్ బిల్డింగ్ పర్మిషన్స్ లేవు, లేబర్ కాలనీకి పర్మిషన్స్ లేవు అని తెలిసి కూడా గ్రామపంచాయతీ నుండి పేరుకే నోటీసులు అసలు ఆ నోటీసులకు వ్యాల్యూ ఉందా అని చింతలపాలెం గ్రామస్తులు అనుకుంటున్నారు. ఇన్ని సంవత్సరాలు లోపం అన్నీ తెలిసి కూడా అధికారుల్లో అలసత్వం ఒక డిపార్మెంట్‌ని కాదు మూడు రకాల డిపార్మెంట్లు మోసం చేసిన స్కూల్ పై దానికి సంబంధించిన యాజమాన్యంపై ఎటువంటి యాక్షన్ లేదు. ఒకటి కాదు రెండు నోటీసులు ఫలితం మాత్రం శూన్యం అసలు ఆ శాఖల నుంచి ఎందుకు యాక్షన్ తీసుకోవట్లేదు అధికారులు అటువైపు చూడటానికిఏ భయపడుతున్నారా అన్నీ తెలిసి మామూళ్ల కోసం ఆగుతున్నారా ఈ అధికారుల నిర్లక్ష్యం ఎన్ని రోజులు వేచి చూడాలని పరిస్థితి వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందని చింతలపాలెం గ్రామ ప్రజలు భావిస్తున్నారు.

# ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలో నెలకొని ఉన్న సమస్యలను వారికి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, నాయకులు బంటు బద్రి, దీకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అందని రుణం... సాగు భారం

(మొదటిపేజీ తరువాయి)

పంట రుణాలను దీర్ఘకాలికంగా చెల్లించలేదనే కారణంతో జిల్లా మొత్తంలో 13వేల మంది రైతులను ఎన్‌పిఎ జాబితాలో చేర్చారు. జిల్లా సాగు విస్తీర్ణం పెట్టుబడి అవసరాలను దృష్టిలో పెట్టుకొని బ్యాంకులు వార్షిక ప్రణాళిక ఖరారు చేస్తాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు రుణ ప్రణాళికను విడుదల చేయలేదు. ఈ ఏడాది ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉండటంతో వార్షిక ప్రణాళికను అధికారులు వెల్లడించలేదని సమాచారం. కొత్తగా అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆగస్టులోగా రుణమాఫీ అవుతుందని ప్రకటించింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంతో ఎంత మందికి రుణమాఫీ అవుతంది. బ్యాంకులో ఉన్న రుణాలను చెల్లించి తిరిగి పంట రుణ పొందితే రుణమాఫీ వస్తుందా లేదా అనే దానిపై బ్యాంకర్లు స్పష్టత ఇవ్వడం లేదు. ప్రాథమిక సమాచారం మేరకు జిల్లా మొత్తంలో 1.19 లక్షల మంది రుణమాఫీకి అర్హులని అంటున్నారు. రుణమాఫబు మొత్తం 1190.60 కోట్లు ఉంటుందని అంచనా.. కటాఫ్ తేదితో పాటు రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలు వస్తే రుణమాఫీపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు అంటున్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో కొంత మంది రైతులు మిగిలిపోయారు. తాజాగా రూ.2 లక్షల రుణమాఫీ చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఆగస్టులో రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో బ్యాంకుల సమాచారం నేపథ్యంలో బ్యాంకుల సమాచార సేకరణలో నిమగ్నమయ్యాయి. 2019 ఏప్రిల్ 1 నుంచి 2023 డిసెంబర్ 10 మధ్యలో పంట రుణం తీసుకున్న వారి వివరాలను బ్యాంకుల వారీగా సేకరిస్తున్నారు.

# బైక్ పై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : బైక్ పై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని దిర్శనపల్లి సబ్ స్టేషన్ సమీపంలోనీ 365 జాతీయ రహదారి పై జరిగింది. గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన అనంతుల ఆంజనేయులు (48) ఎర్రపహాడ్ నుండి దిర్శనపల్లి గ్రామానికి వెళుతున్న సమయంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

## కొలిశెట్టి యాదగిరిరావు




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఖరీఫ్ సీజను ప్రారంభమైనందున రైతుల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసాను నిధులను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఉద్యోగస్తుల భవనంలో పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైంది రైతులకు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసుకొనుటకు ప్రభుత్వ అందిస్తున్న రైతు భరోసా సంక్షేమ పథకాన్ని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. రైతులకు అందించే విత్తనాలను సొసైటీలలో పూర్తిగా ఉండేటట్లుగా ఏర్పాటు చేసి సబ్సిడీల ద్వారా విత్తనాలు రైతులకు అందజేయాలని అలాగే ఎరువులను కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ కందాల శంకర్ రెడ్డి మండల కార్యదర్శిలు కడియం కుమార్ కల్లేపల్లి భాస్కర్ నాయకులు దేవరాజు ముత్తయ్య శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్లు సైదులు వెంకయ్య సావిత్ర శైలజ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

## – మునుగోడు పట్టణం సుందరీకరణ కోసం అధిక నిధులు కేటాయించాలని వినతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మరియు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించిన సందర్భంగా సోమవారం మునుగోడు పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ మరియు యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డిలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తప్పకుండా మంత్రి వర్యులు అవుతారని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా మునుగోడు పట్టణానికి అధిక నిధులు కేటాయించి పట్టణాన్ని సుందరికరణ చేయవలసిందిగా ఎమ్మెల్యేని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా అధిక నిధులు తెచ్చి మునుగోడు పట్టణాన్ని సుందరి సుందరీకరణ చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేద్దాం : ఎమ్మార్పీఎస్



చండూర్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఎంఎస్‌పి జిల్లా సహాయ కార్యదర్శి నలగంటి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీస్ మునుగోడు నియోజకవర్గం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ సంయుక్తంగా పాల్గొని మాట్లాడుతూ షెడ్యూల్ కులాను ఎబిసిడిలుగా వర్గీకరించి మాదిగ, మాదిగ ఉపకులాకు న్యాయం చేయాలని ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై సంవత్సరాలుగా ఉద్యమం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో గతంలో ఎన్నో అవమానాలు, అక్రమ కేసులు, అణిచివేతలు, ప్రభుత్వ నిర్బంధాలు అన్నింటిని అధిగమించి జాతి భవిష్యత్తు లక్ష్యంగ్గ పనిచేసిన నిస్వార్ధ ఉద్యమకారుల త్యాగాలను భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిపేందుకు 1994 నుంచి 2024 వరకు దాదాపుగా సమాజంలోని అన్ని వర్గాలకు లబ్ది పొందే విధంగా పోరాటం చేసిన ఉద్యమం ఈ ప్రపంచంలో ఏదైనా ఉద్యమం ఉందంటే అది దండోరా ఉద్యమం. మందకృష్ణ మాదిగ నాయక త్వంతో ఇంత గొప్ప ఉద్యమ చరిత్ర కలిగిన దండోరా ఉద్యమ నాయకుడు పుట్టిన గడ్డ వరంగల్ ఈ గడ్డపైన ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సందర్భంగా జాతి ఆత్మగౌరవ కవాతును లక్షలాది మందితో జరపడం మన కర్తవ్యం కాబట్టి ప్రతి గ్రామంలో మాదిగ యువతి యువకులను చైతన్యం చేసి జులై 7న వరంగల్ గడ్డపైన జరగబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరిగి దుర్గాప్రసాద్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యేఉడు కురుపాటి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు ఆకారం యేసు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాంపల్లి మండలం ఉపాధ్యక్షులు జోగు యాదయ్య మాదిగ, మర్రిగూడ మండల నాయకులు మైలారం రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### అశ్రీ సొసైటీ కందుల రామ్ కిషోర్ పూర్ణిమ

# పేద విద్యార్థులకు చేయూత



గరిడేపల్లి మేజర్ న్యూస్‌ః మండలంలోని పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో కందుల రామ్ కిషోర్ రెడ్డి పూర్ణిమ రెడ్డి దంపతుల ముద్దుల కుమార్తె పూర్విక రామ్ అన్న ప్రసన్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు 8000 రూపాయల విలువగల బ్యాగులు, టిఫిన్ బాక్స్ తదితర విద్యాసామాగ్రి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్ ద్వారా పిల్లలకు అందజేశారు. అలాగే స్వీట్ల పంపిణీ చేశారు. గత 5 సంవత్సరాలుగా అశ్రీ సొసైటీ ఆధ్వర్యంలో పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు వారి కుమార్తె అన్న ప్రసన్న సందర్భంగా పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణప్రాసన మందు పంపిణీ



కోదాడ, మేజర్ న్యూస్ : వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో తమ్మరలోని డాక్టర్ సురేష్ జకోటియా హాస్పిటల్ ఆవరణలో చిన్నారులకు ఉచితంగా స్వర్ణప్రసాన మందు పంపిణీ చేశారు. వైద్యులు వంగవీటి భరత్ చంద్ర, గడ్డం లక్ష్మీప్రసన్న, వాసవీ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి, ఓరుగంటి నిఖిల్, రాయపు వెంకట నారాయణ, లక్ష్మీనర్సయ్య, జగిని ప్రసాద్, వంగవీటి గురుమూర్తి పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు చట్ట భద్రత కల్పించాలి

శాలిగౌరారం మేజర్ న్యూస్‌ః రాత్రనక, పగలనక గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు చట్టబద్దత కలిపించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వైఎస్సార్ ప్రభుత్వంలో గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణ ఇప్పించారని, తమకు చట్టబద్దత కలిపించే సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించడం దురదుష్టకరమని అన్నారు. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం సీనియర్ వైద్యులు వీపూరి పరాంకుశం, గౌరవ అధ్యక్షులు దునక వెంకన్న, బండారు ధనుంజయ, మాదు వెంకన్న, అశోకా చారి, దామెర్ల శ్రీనివాస్, జెబ్బార్, దొనకొండ అంజయ్య, స్వామి, వీరాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ మండలాన్ని రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి





మోత్కూర్ మేజర్ న్యూస్‌ః మోత్కూర్ మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఈ మేరకు మోత్కూరుకు ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన మోత్కూరు మండలం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేక జిల్లా కేంద్రమైన భువనగిరి వెళ్లాలంటే 42 కి.మీ వెళ్లవలసి ఉందని, తద్వార ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదయ వ్యక్తం చేశారు. దశాబ్దకాల ఈ ప్రాత చిరకాల రెవిన్యూ డివిజన్ అనేక సమస్యలు ముడిపడి ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రజలకు పరిపాలన సౌలభ్యం కొరకు 5 మండలాల కలిపి ఒక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన రాగానే రాష్ట్ర ప్రజలు సంతోషించడమే కాకుండా కొన్ని చోట్ల రెవిన్యూ డివిజన్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేకపోవడం వల్ల మారుమూల గ్రామీణ ప్రాతాల ప్రజలు సుమారుగా 70 కి.మీ ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో తాలుకా కేంద్రంలో కొనసాగిన మోత్కూర్ మండలాన్ని రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు కృషి చేయాలని మోత్కూర్ ఆత్మకూర్ ఎం గుండాల అడ్డగూడురు, మోట కొండూరుతో పాటు అవసరమైతే నూతనంగా ఏర్పాటు కానున్న వేములకొండ మండలాన్ని కలిపి ఏర్పాటు కృషి చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి రెవిన్యూ డివిజన్‌కై నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎంపీని సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సూదగాని పాండు. పల్లెపంగ నర్సింహ్మా, రమేష్, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతతో కలసి ఉత్సవ కమీటి ఎన్నిక

### – మహేందర్



భువనగిరి (మోటకొండూరు)మేజర్‌న్యూస్‌ఃమండల కేంద్రంలో నిర్వహించబోవు బోడ్రాయి పండుగను అత్యంత వైభవపేతంగా నిర్వహించాలని,అందుకు ఈ బోడ్రాయి పండుగకు ఒక యువతతో కూడిన కమీటిని ఏర్పాటు చేయాలని ,ఇందులో గ్రామములోని అన్ని కూలాలకు సంబందించిన (ఐదుగురు చొప్పున)కమీటిలో తీసుకోవాలని కోరుతున్నామని మహేందర్ తెల్పారు.ఈ సందర్బంగా మహేందర్ మాటలాడుతు రాబోవు రోజులలో మోటకొండూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అబివృద్ధి పరుచుటకు ఈ కమిటీ దోహదపడుతుందని మంచి ఆలోచనతో తాము ముందుకు సాగుతున్నట్టు తెల్పారు.ఈ వేదిక ద్వార రాబోవు రోజులలో మన గ్రామము నుండి ఒక మంచి రాజకీయ నాయకుని తయారు చేసుకున్నావారం అవుతామని తెల్పారు.అందుకు అందరు సహకరించాలని కోరారు.

# మీసేవ రేట్ల ప్రకారమే డబ్బులు చెల్లించాలి



మిర్యాలగూడ రూరల్, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు సకాలంలో మీసేవ సర్టిఫికేట్లు అన్ని తీసుకోవాలని స్థానిక మిర్యాలగూడ తహసిల్దార్ తెలిపారు. పాఠ శాలలు ఓపెన్ అవుతున్న క్రమంలో విద్యార్థులకు కాస్ట్ ఇన్కమ్, ఓబీసీ సర్టిఫికేట్స్ అవసరం ఉంటా యి కనుక మీరు ముందస్తుగా దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. అలాగే ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా విద్యార్థులే నేరుగా మీ సేవలో అన్లైన్ చేసుకొని తహసిల్దార్ ఇన్వార్డ్‌లో ఇవ్వవలసినదిగా మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్ హరిబాబు కోరారు.

# విత్తన స్క్వాడ్ టీమ్ ఆకస్మిక తనిఖీ





తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః తుర్కపల్లి మండలంలోని మాధాపూర్ తుర్కపల్లి, ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి గ్రామాలలో విత్తన స్క్వాడ్ టీమ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. భువనగిరి ఎడిఎ దేవ్‌సింగ్, తుర్కపల్లి, వలిగొండ పోచంపల్లి మండల వ్యవసాయఅధికారుల ఆధ్వర్యంలో ఈ తనిఖీ నిర్వహిచబడింది. ఇందులో భాగంగా ఎడిఎ విత్తన కొనుగోలు, ఎంఎస్‌పి ధర మించకూడదని, కొనుగోలు చేసిన రైతుకు బిల్లు తప్పనిసరిగా అందజేయాలని విత్తన డీలర్లను ఆదేశించారు. విత్తన విక్రయ వివరాలు కలిటిన రిజిస్టర్లు అప్‌డేట్‌లో ఉండాలని సూచించారు. సీడ్ యాక్ట్ ప్రకారమే అమ్మకాలు జరగాలని, కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ అజయ్ కుమార్

నడిగూడేం,మేజర్‌న్యూస్:సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నడిగూడేం ఎస్ఐ అజయ్ కుమార్అన్నారు.సోమవారం నడిగూడేం పోలీస్ స్టేషన్ లో సైబర్ నేరాలు,మూడ నమ్మకాలు,నకిలీ విత్తనాలు తదితర అంశాల పై ఫోలీసు కళాజాత బృందాలు చేటప్టిన ఆటా పాట అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లొ శాంతి భధ్రతలకు భంగం కలుగకుండా పరిష్కరించుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఎటిఎం కార్డు నంబర్,ఓటీపీ నంబర్ లు చెప్ప వద్దన్నారు.ఈకార్యక్రమం లో కానిస్టేబుళ్ళు వీరబాబు,ప్రతాప్ రెడ్డి,కళా బృందం ఇంచార్జి యల్లయ్య,గోపి,కృష్ణా చారి తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# నేరేడుగోమ్ము మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నేరేడుగొమ్ము, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండల సర్వసభ్య సామవేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, ఎంపీపీ బిక్కు నాయక్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పలువురు ఎంపిటీసీలు తమ మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రశ్నించగా, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు వివరించారు. మండల అభివృద్ధికి అధికారులు కలిసికట్టుగా సాగాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసికట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పరచాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా అధికారులు కృషి చేయాలన్నారు. విద్యవైద్య పేద ప్రజలకు అందేలా అధికారులు నిరంతరంగా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా అందేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫారెస్ట్ అధికారులు అడవే ఆధారంగా జీవించే ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలన్నారు. ప్రస్తుతం ఈదురు గాలులు వల్ల కరెంటు తీగలపై చెట్లను పడకుండా ముందస్తుగానే చెట్లను తొలగించాలని అధికారులను సూచించారు. మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు ఎంపిడిఓ, వైస్ ఎంపిపి, ప్రజా ప్రతినిధులు, పలువురు ఎంపిటిసిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలసిన దబ్బుటి శేఖర్



భువనగిరి మేజర్‌న్యూస్ః వరంగల్, ఖమ్మం మరియు నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నను సామాజిక కార్యకర్త క్యూ న్యూస్ కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా శేఖర్ మాటలాడుతు పట్టబద్రుల సమస్యలపై పోరాటాలను నిర్వహించాలని కోరినట్టు తెల్పారు.

## షాదీఖాన స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రం నందు మైనార్టీ సోదరులకు మంజూరైన షాదీ ఖానా స్థల పరిశీలనకు వచ్చిన రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు ఎంపిపి కొట్టే పద్మ సైదేశ్వర రావు, జెడ్పిటిసి పద్మ గోవింద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులు ప్రజలు పాల్గొన్నారు.

## దొంగతనాలు, గంజాయి సరఫరా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్




దేవరకొండ, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని తన నివాసంలో పోలీస్ అధికారులతో సమీక్షించి దేవరకొండ పట్టణంలో దొంగతనాలను అరికట్టుటకు, యువత గంజాయి, ఇతర మత్తు మాదక ద్రవ్యాలపైన ఉక్కుపాదం మోపాలని సూచించారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకి అందుబాటులో ఉండి న్యాయం జరిగేలా చూడాలి అని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశించారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ పరిధిలో దీర్ఘకాలిక రుణాలు మంజూరైన లబ్దిదారులకు ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, బుడిగం నరేష్, కమతం వెంకటయ్య, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, శెట్టి శ్రీనివాస్, గుండపనేని ప్రభాకర్, బాబు, సీఈఓ వెంకటేశ్వర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి గంగిడి మనోహర్ రెడ్డి, బిజెపి మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య జన్మదిన వేడుకలను సోమవారం మునుగోడు మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు, అభిమానులు, కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి ఓ బిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బొల్గురి రమేష్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చోలేటి బ్రహ్మ చారి, కర్నాటి శేఖర్, కొత్త శంకర్,కర్నాటి లింగయ్య, మారెడ్డి వెంకట్ రెడ్డి,ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు యాదయ్య, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి స్వామి, పోలే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి డా.గంగిడి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో మనోహర్ రెడ్డి నివాసానికి వెళ్లి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానంచి శుభాకాం



క్షలు తెలిపారు. అదే విధంగా మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య జన్మదిన వేడుకలను డాక్టర్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు భవనం మధు సూధన్ రెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చోలేటి బ్రహ్మ చారి, కర్నాటి శేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, పంతంగి గోపాల్, బిజెపి సీనియర్ నాయకులు గుండాల నరేష్ పాల్గొన్నారు.

**చండూర్ ః** బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన దినోత్సవం సందర్భంగా చండూర్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో చండూర్ మున్సిపాల్ పరిధిలోని చౌరస్తా వద్ద బాణా సంచా కాల్చి కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సోమ నర్సింహ్మా, కోమటి వీరేశం, బూతరాజు శ్రీహరి, తడకమళ శ్రీధర్, బోడ ఆంజనేయులు, సోమ శంకర్, మాదగోని స్వామి, పేర్ల గణేష్, బూతరాజు స్వామి, పల్లెగోని చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ గురుకులలో ర్యాంకుల పంట

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జాతీయస్థాయిలో ప్రకటించిన ఐఐటి జేఈఈ అడ్వాన్స్ ప్రవేశ పరీక్షలో జిల్లా కేంద్రంలోని గ్రంథవారిగూడెంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (సిఓఈ) బాలికలు కార్పోరేట్ కళాశాలకు ధీటుగా సత్తా చాటి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత కుమారి తెలిపారు.వి. యశ్వంతి 2421 ర్యాంకు,జి.కీర్తన 7030 ర్యాంకు వీరితోపాటు ఆరు మంది విద్యార్థులు అర్హత సాధించారు. జాతీయస్థాయి నీట్ ప్రవేశపరీక్షలో పి నవ్య మెడికల్ సీట్ కు అర్హత సాధించారు. విద్యార్థులను, బోధనా సిబ్బందిని ఆర్ సి ఓ హెచ్. అరుణ కుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. లలిత కుమారి లు సన్మానించారు.



### 25వ వార్డులో

## స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

### హాజరైన ఎమ్మెల్యే పద్మావతి

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ బాబా



కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణంలోని 25వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ సమాజ సేవ చేస్తున్న సయ్యద్ బాబాను ప్రత్యేకంగా అభినందించారు. మునిసిపల్ చైర్ ఉమెన్ సామినేని ప్రమీల, కౌన్సిలర్ మదార్, గురవయ్య, అరుణ్, పుల్లయ్య, నాగేశ్వరరావు, పృధ్వీ, మంగ, పుష్ప పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీలో చేరిన మెప్మా ఆర్పీలు



కోదాడ, మేజర్ న్యూస్ : మునిసిపాలిటీలోని మెప్మా ఆర్పీలు ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో ఐఎన్టీయూసీలో చేరారు. పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మునిసిపల్ చైర్ ఉమెన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, వార్డు కౌన్సిలర్ గందం యాదగిరి, స్వామి నాయక్, సైదా నాయక్, షేక్ పర్వీన్, పొక్కుల నాగమణి, మాధవి, షేక్ హసీన, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర్‌రావు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తొండపు సతీష్ కుమార్, ఉన్నం హనుమంతరావు, చాపల శ్రీను, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, సజ్జా రామ్మోహన్‌రావు, చావా హరినాధ్, ఏటుకూరి సురేష్, నెల్లూరి వెంకటేశ్వర్లు, రేవంత్ రెడ్డి, ముంద్రా రామారావు, బాబా షర్ఫుద్దీన్, రాంబాబు, రమేష్, సహదేవ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని మాల్ గ్రామంలోని అములు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆడేపు రజిత - రవి కుమార్తె, కుమారుల"నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులనుదేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచర్ల గిరి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్

### పదవ తరగతిలో 100% ఉత్తీర్ణ సాధించిన పాఠశాల

### డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు











చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో ఎల్కేజీ నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు ఇంగ్లీష్ మీడియంలో అధునాతనంగా డిజిటల్ బోర్డ్ ద్వారా క్లాసులు నిర్వహిస్తున్నట్లు ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ కాజా నవాజ్ తెలిపారు. గతంలో విద్యార్థులు హైదరాబాద్ వెళ్లేవారని, వేలాది రూపాయల ఖర్చు చేసే వారిని, ది రెయిన్బో రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో అతి తక్కువ ఖర్చుతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు వారు తెలిపారు. ఎల్కేజీ విద్యార్థులకు ఆటపాటలతో పాటు, విద్యార్థులకు వివిధ రకాల ఆటవస్తువులు ఆడుకోవడానికి ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్‌తో పాటు ఇంగ్లీష్ లాంగ్వేజ్ మెరుగుపరుచుటకు కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు. అనుభవమైన టీచర్లతో విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందిస్తున్నట్టు వారు తెలిపారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకుల, తల్లిదండ్రుల సహకారంతో స్కూలు అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వారు తెలిపారు. అదేవిధంగా చింతపల్లి మండలంలోని ప్రథమంగా డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు, ఐఐటి, నీట్ క్లాసులు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీలచే ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు.

## ఆర్టీసీ వారి పై చర్యలు తీసుకోవాలి

### పది రూపాయల కాయిన్ పై అపోహలు వద్దు

### భాజపా జిల్లా నాయకులు కనిగిరి గోవర్ధన్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పది రూపాయల కాయిన్ పై అపోహలు వద్దని రిజర్వ్ బ్యాంక్ చెప్పినా కానీ ఆర్టీసీ వాళ్ళు తీసుకోవడంలేదని భాజపా జిల్లా నాయకులు కనిగిరి గోవర్ధన్ అన్నారు. మార్కెట్లో 10 కాయిన్ పై అపోహలు వస్తున్నాయని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పోస్ట్ ఆఫీస్ వాళ్ళు పెన్షన్లు ఇస్తున్నారని వారు పది రూపాయల కైన్ కూడా ఇస్తున్నారని దీనితో ప్రజలు గందరగోళంకు గురవుతున్నారని దీనిపై ప్రజలు ఆలోచించాలని వారు కోరారు. రిజర్వ్ బ్యాంక్ సూచన ప్రకారం వ్యాపారస్తులు బ్యాంకు వాళ్ల ప్రజలు వాడుకలోకి తేవాలని వారు అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కొయ్యడ నరసింహ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నందున ఆ పిల్లల భవిష్యత్తుకై మానవతా దృక్పథంతో సోమవారం తన చిన్ననాటి మిత్రుడు వాకిటి జంగారెడ్డి యొక్క అమ్మ వాకిటి లక్ష్మమ్మ పౌండేషన్ ద్వారా రూ.50000, మాజీ సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్ రెడ్డి రూ.25000, వంగాల లింగారెడ్డి రూ.21000 ,దుబ్బాక లింగస్వామి, ఐలయ్య రూ రూ.20000, కందకట్ల రాజశేఖర్ రెడ్డి రూ.15000, గుర్రం శ్రీధర్ రెడ్డి రూ.10000, వాకిటి రాజిరెడ్డి, భరత్ రెడ్డి రూ.10,000 లు మరికొంత మంది మిత్రుల సహాయంతో రూ.2,35,000ల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.బాల్ రెడ్డి, ఎన్.శ్రీనివాస్ రెడ్డి, డి.కృష్ణ, అంజయ్య, సైదులు, మల్లేష్, శ్రీశైలం, మహంకాళి, వెంకటేష్,మధు, శంకర్, రజిని తదితరులు ఉన్నారు.

## రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



నూతనకల్, మేజర్‌న్యూస్ : నూతనకల్ గ్రామ రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరమల్ల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా వీరమల్ల హుస్సేన్ లను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి

**- ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా విద్యార్థులకు వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలి - నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం, సస్పెండ్ చేయాలని డిమాండ్ - ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆందోళన**

13




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణరెడ్డి భవన్ నుంచి వై జంక్షన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, నీట్ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ప్రస్తుతం ఎన్డీఏలో ప్రభుత్వం లో కీలకంగా ఉన్న చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో 1.40లక్షల మంది నీట్ పరీక్షను రాసి, ఉత్తీర్ణత పొందిన విద్యార్థుల పక్షాన నిలబడి, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో విద్యా భవిష్యత్ ను కోల్పోయే విద్యార్థులకు బాసటగా నిలబడి కేంద్ర ప్రభుత్వం నుండి వైదొలగాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ... నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందని వారు అన్నారు. హర్యానా లోని పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నాపత్నం లీక్ అయ్యిందా..? లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. 720 మార్కులకు గానూ నీట్ యుజి పరీక్షను పెన్, పేపర్ విధానంలో నిర్వహించారని, ఈ పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉన్నాయన్నారు. ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పు సమాధానానికి ఒక నెగెటివ్ మార్కు ఉంటుందని, అటువంటి పరిస్థితిలో.. ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయన్నారు. ఎవరైనా ఒక ప్రశ్నను వదిలివేస్తే, 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయి. ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతో పాటు తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులు వస్తాయి. కానీ ఈసారి నీట్ యుజి పరీక్షలు కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు తమకు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ వివాదంపై తాజాగా ఎన్టీఏ వివరణ ఇచ్చిందని, కొన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహణలో జాప్యం జరిగిందని వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం అభ్యర్థులు హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారని, వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం జరిగిందని డైరెక్టర్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ఇలా గ్రేస్ మార్కులు పొందిన వారిలో మైనస్ 20 నుంచి 720 వరకు మార్కులు వచ్చిన విద్యార్థులూ ఉన్నారన్నారు.నీట్ పరీక్షలో కొన్ని సెంటర్లలో విద్యార్థులు సమయం కోల్పోవడం వల్ల వారు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్టిఏ వివరించిందని, అయితే ఏ ప్రాతిపదికన ఎంత గ్రేస్ మార్క్ ఇచ్చారో మాత్రం ఎన్టిఏ స్పష్టత ఇవ్వలేదన్నారు. కేవలం కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు ఇచ్చారని, మిగతా విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. నీట్ యుజి పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టిఏ నివృత్తి చేయాలని, అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరూ భావిస్తారని వారు డిమాండ్ చేశారు.ఈ సారి నీట్ పరీక్షలో పేపర్ లీక్ అయ్యిందని, భారీ స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలు నీట్ యుజి పరీక్షలో అవకతవకలకు పాల్పడినట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, నిపుణులు డిమాండ్ చేస్తున్నారన్నారు.ఫలితాలను కూడా పది రోజులు ముందుకు జరిపి జూన్ 4కే విడుదల చేశారు. ఎలక్షన్ రిజల్ట్ వచ్చిన రోజే ఈ ఫలితాలను విడుదల చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందో తెలియడం లేదన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మెడికల్ కాలేజీలకు పర్మిషన్లు ఇస్తుంది. దీని వలన తక్కువ ర్యాంక్ వచ్చినోళ్లకూ మెడిసిన్ సీట్లు వస్తున్నాయని వారు ఆరోపించారు. దీంతో క్వాలిటీ వైద్యం అందే చాన్స్ తక్కువగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనీల్, షబీనా, పూజా, కిరణ్మయి,నేహా, ప్రమోద్, కిరణ్, తన్మయి, మురహరి తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేసిన అభిమానులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గ 64వ జన్మదిన వేడుకలు కేపిహెచ్బి బాలయ్య ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలని ఫేజ్-1 లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అట్లూరి దీపక్, చలసాని హేమంత్, గోపికృష్ణ గూడూరి, గోగినేని గోపినాథ్, తుమ్మల మహేష్, సాయి కిరణ్ నెక్కంటి, ఆచంట రామారావు, మేడసాని చరణ్ కౌశిక్, యడ్లపల్లి సుమన్, వజ్జా భరత్, బోయపాటి హరికృష్ణ, కడియాల నవీన్, చైతన్య వల్లేటి, ప్రేమ్ హర్ష, వేణు చౌదరి, కోడే(సిన్నా), మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ ఆవిష్కరణ...



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ అధికారికంగా ఆవిష్కరించబడినందున రియల్ ఎస్టేట్ రంగం ఒక సంచలనాత్మక సంఘటనకు సాక్ష్యమిచ్చిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ల్యాండ్‌మార్క్ ఈవెంట్ రియల్ ఎస్టేట్ పరిశ్రమ నుండి విభిన్నమైన వాటాదారుల సమూహాన్ని ఒకచోట చేర్చి, సహకారం, ఆవిష్కరణ మరియు వృద్ధిని ప్రోత్సహిస్తుందన్నీ అన్నారు. ఏం.బి.ఎన్ రి ప్రైమ్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది ద్వారా జీవం పోసుకున్న టి.ఎస్.వి ప్రసాద్ (ఛైర్మన్) మరియు సి . ఏ రాజేష్ డొంకేశ్వర్ (వైస్ చైర్మన్)ల ఆలోచన. నెట్‌వర్క్ రియల్ ఎస్టేట్ రంగంలో నిమగ్నమైన నిపుణులు మరియు సంస్థలను కనెక్ట్ చేయడానికి, సహకరించడానికి మరియు అనేక అవకాశాలను ఉపయోగించుకోవడానికి బలమైన ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సి ఎ .రాజేష్ డొంకేశ్వర్ హోలిస్టిక్ కార్పొరేట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, ఇది ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ మరియు వర్చువల్ సి.ఎఫ్.వో సర్వీస్ ప్రొవైడర్ సంస్థ అని అన్నారు. రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ ఆవిష్కరించబడినందున రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన పురోగతికి సిద్ధంగా ఉంది. ఈ ఈవెంట్ వాసవి గ్రూప్ ద్వారా స్పాన్సర్ చేయబడింది మరియు ఎస్.ఎస్.ఎల్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మరియు సంపంగి ఇన్‌ఫ్రా ప్లాటినం స్పాన్సర్‌లచే అందించబడింది, ఇది పరిశ్రమను ఏకీకృతం చేయడానికి మరియు ఉన్నతీకరించడానికి రూపొందించబడిన పరివర్తన వేదిక యొక్క ప్రారంభాన్ని సూచిస్తుందని అన్నారు.

# విగ్రహ ప్రతిష్ట వేడుకలు పాల్గొన్న కార్పొరేటర్ల మండ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భువనగిరి యాదాద్రి జిల్లా పిల్లాయపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ0 సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎరుకల రాములు జన్మదినం సందర్భంగా సతీష్ గౌడ్ ఆయనకు శాలువా కప్పి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సీనియర్ నాయకులు కన్నయ్య, రాజకుమార్, మహేందర్ , సతీష్ పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్‌తో సన్ మొబిలిటీ చారిత్రాత్మక డీల్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సన్ మొబిలిటీ ఎలెక్ట్రిక్ వాహనాలకు(ఈవి), శక్తిని అందించే మౌలిక సదుపాయాలను అందించడానికి ఇది ఒక ముఖ్యమైన సరఫరా దారి. ఇండియన్ ఆయిల్ తో దీని ప్రణాళికాబద్ధమైన జాయింట్ వెంచర్ ని ప్రకటించింది. 2030 నాటికి అతిపెద్ద బ్యాటరీ స్వాపింగ్ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో ఒకదానిని స్థాపించడానికి, అమలు చేయడానికి విభిన్నమైన, సమీకృత శక్తి మేజర్ ని అందించనుంది.

ఈ జాయింట్ వెంచర్ వచ్చే 3 సంవత్సరాలలో 40 పూగా నగరాల్లో 10,000 కన్నా ఎక్కువ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ లకు పెంచబడుతుంది. ఎలాంటి అంతరాయం లేని ఎలెక్ట్రిక్ మొబిలిటీ ని 2 డబ్ల్యూ, 3 డబ్ల్యూ మరియు చిన్న 4 డబ్ల్యూ వాహనాలకు అందిస్తుంది. దీనికి సౌకర్యవంతమైన "బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్"( బి ఏ ఏ ఎస్) మొబిలిటీ పరిష్కారాన్ని అందిస్తుంది.

సన్ మొబిలిటీ ప్రస్తుతం భారత దేశంలో 20 నగరాల్లో 25,000 ఎలెక్ట్రిక్ వాహనాలకు మద్దతును ఇస్తుంది మరియు 630 స్టేషన్ల ను మరియు 50,000ం స్మార్ట్ బ్యాటరీలను ఉపయోగిస్తుంది మరియు అది ఒక నెలకి మిలియన్ల స్వప లను చేస్తుంది మరియు 2 మరియు 3 వీలర్ వినియోగదారులకి సహాయాన్ని అందిస్తుంది.

"ఏడు సంవత్సరాల క్రితం, ఎలెక్ట్రిక్ వాహనాలను తక్కువ ధరలకు అందించడానికి సన్ మొబిలిటీ స్థాపించబడినది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలను చార్జ్ చేసే సమయాన్ని మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. అందువలలా మేము బ్యాటరీ మార్పిడి కోసం ప్రపంచంలోని ప్రముఖ ఓపెన్ ఆర్కిటెక్చర్ ప్లాట్‌ఫారమ్‌ను సృష్టించాము. ఇది బహుళ ఓ ఈ ఏం లలో వివిధ ఎలక్ట్రిక్ వాహనాల రకాల కారకాలకు సజావుగా మద్దతు ఇస్తుంది మరియు ప్రపంచంలోని ప్రముఖ ఇంధన సంస్థల భాగస్వామ్యంతో ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేము కలిసి భారతదేశంలో మొబిలిటీ ని మార్చడలో మరియు ప్రపంచం అనుసరించడానికి ఒక బెంచ్‌మార్క్‌ని సృష్టించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించడం నాకు చాలా గర్వంగా ఉంది." అని సన్ మొబిలిటీ యొక్క సహ స్థాపకుడు మరియు చైర్మ్యాన్ చేతన్ మైని అన్నారు.



కేంద్రమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన కిషన్ రెడ్డి ని ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. గౌతమ్ రావు, జుబ్లీహిల్స్ బీజేపీ నాయకులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, కే.గంగరాజు, తాత రవి తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# లబ్ధిదారులకు న్యాయం చేయండి

## – బీఆర్ఎస్ పార్టీ



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన “ఆరు గ్యారంటి”పథకాలలో భాగంగా గతంలో భువనగిరి మున్సిపాల్‌లోని 35 వార్డుల నుండి ధరఖాస్తులను స్వీకరించారని,కానీ గృహజ్యోతి,మహలక్ష్మి పథకాల నిమిత్తం,ప్రభుత్వం కొంత మంది నుండి అన్‌లైన్ ద్వార ధరఖాస్తులను తీసుకున్నారని,అదేవిదంగా మిగిలిన వారి దగ్గర నుండి కూడ పాత,కొత్త మున్సిపాల్ భవనం నుండి ధరఖాస్తులను తీసుకోవాలని,అర్హు లైన వారికి తగిన న్యాయం చేయాలని భువనగిరి పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,పట్టణ ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి మున్సిపాల్ కమీషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమములో నాయకులు తాడూరి బిక్షపతి,సురేష్ యాదవ్,సిరిపంగ సుభాష్,హరికిషన్ పాల్గోన్నారు.

# లబ్ధిదారులకు అనుగుణంగా అధికారులు పని చేయాలి

## – చల్లగురుగుల రఘుబాబు



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాల్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రేస్ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు ప్రభుత్వంపై డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న “ఆరు గ్యారంటి”పథకాలను మున్సిపాల్ కమీషనర్ అబాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిదంగా గతంలో ఎన్నికల కోడ్ ఉన్నందున సంక్షేమ పథకాల అమలులో జ్యాప్యం అవడంతో,కోడ్ అయిపోయిన వెంటనే లబ్ధిదారులు తమకు రావాలసిన ఉచిత గ్యాస్,కరెంట్ లాంటి పథకాలు రావడంలేదని మున్సిపాల్ కమీషనర్‌ను అడిగే,అతను నిర్లక్ష్యంగా సమాదానం ఇస్తున్నారని,వీరిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, వీరి స్దానంలో మరోక అధికారిని నియమించాలని, లేకుంటే కాంగ్రేస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరక పోవడం, ప్రజలలో కాంగ్రేస్ పార్టీపై అపనమ్మకం ఏర్పాడుతుందని తెల్పారు.వెంటనే మున్సిపాల్ కమీషనర్‌ను మార్చాలని,ప్రజలు ఇచ్చిన ధరఖాస్తులను పరిశీలించి సంక్షేమ పథకాలను అందించాలని కోరారు.

# లోప పోషణ గుర్తించుటకు గ్రోత్ మానిటరింగ్

## ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ

కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః పిడి ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి అన్ని అంగన్వాడి సెంటర్లలో చిన్న పిల్లలకు పోషకాహార లోపం వలన పిల్లలు బరుకు తక్కువగా ఉండడం, హైట్ తక్కువగా ఉండడం వీటిపై ప్రభుత్వం చిన్న పిల్లలకు అంగన్వాడి స్కూల్‌ల ద్వారా చ్ని పిల్లలకు పోషకాహారాలు అధికంగా అందించి చిన్న పిల్లలకు వారి హైట్ దగ్గర బరువు ఉండేడట్లు పిల్లలు బలహీన పడకుండా తగు జాగ్రత్తలు అంగన్వాడీ కేంద్రాల పిలలకు మంచి ఫుడ్డు అందించి పిల్లలను అంగన్వాడి స్కూల్‌లలో వారి హైట్ వెయిట్ కొలమానము చేసి వారి పేర్లను నమోదు చేసుకొని పిల్లలకు మంచి పోషకాహారము అందిస్తున్నామని అంగన్వాడి సూపర్‌వైజర్ తిప్పర్తి



రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలు తల్లులు, అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా, ఏ వరలక్ష్మీ ఎం సుజాత, ఎన్ జయంతి ఎస్ మేరీ కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ కళాశాలల ఫీజుల దోపిడిని ఆరికట్టాలి

## – పరలపల్లి రవీందర్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతులను కల్పిస్తు, కార్పోరేట్ కళాశాలలో ఫీజులను ఆరికట్టాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ప్రభుత్వంను డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమీటి ఆద్వర్యంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యలయంను ముట్టడించారు.ఈ సందర్భంగా రవీందర్ మాటలాడుతు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్న ప్రైవేట్ కార్పోరేట్ జూనియర్ కళాశాలల దోపిడిని ఆరికట్టాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా విచ్చలవిడిగా కార్పోరేట్,అకాడమీల పేరుతో పుట్టగొడుగులలాగున జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారని,అందులో ఎలాంటి వసతులు ఉండవని,విచ్చల విడిగా ఫీజులను దోచుకుంటున్నారని,రాష్ట్ర ప్రభుత్వం వాటి దోపిడిని ఆరికట్టడ డంలో విఫలం అయినదని తెల్పారు.ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం వాటిపైన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని,విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, శాశ్వత ప్రతిపధికన ఉపాద్యాయులను నియమించాలని కోరారు. అనంతరం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సుక్రటరీ వసుందరకు వినతి పత్రంను అందించారు.ఈ కార్యక్రమములో యాదాద్రిభువనగిరి నుండి రాము పాల్గోన్నారు.

# కూలీ, భూమి పోరాటాలను ఉదృతంగా కొనసాగిద్దాం

## – కొండమడుగు నరసింహ

భువనగిరి, మేజర్‌న్యూస్ ః సిపిఎం సీనియర్ నాయకులు కామ్రెడ్ పల్లెర్ల బిక్షపతి ఈశయ సాధనకు అందరం కలసి కూలీ,భూమి పోరాటాలను ఉదృతం చేయాలని రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు.ఈ సందర్బంగా మండల పరిదిలోని చీమలకొండూరు గ్రామములో జరిగిన పల్లెర్ల బిక్షపతి సంతాప సభలో పాల్గోని మాటలాడుతు ఏ ఆశయ సాధన కోసం బిక్షపతి తన చివరి శ్వాస వరకు పోరాడినాడో,అట్టి అశయ సాధన కోసం తామందరం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమములో మండల కార్యదర్శి దయ్యాల నరసింహ,కొండ ఆశోక్, సిలివేరు ఎల్లయ్య, మైసయ్య,వడ్డెబోయిన వెంకటేష్,బోడ అంజనేయులు,కూకుట్ల కృష్ణ,కళ్లెం నరసయ్య,రావుల కిష్టయ్య తదితరులు పాల్గోన్నారు.



# తమ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను తమకు ఇవ్వండి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః గత ప్రభుత్వ హయంలో భువనగిరి పట్టణంలో సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు కేటాయించినది.కాని అట్టి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక వసతులు కల్పించక పోవడంతో లబ్దిదారులు నివాసం ఉండలేక పోయారు. కాని అట్టి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు పీటి వసతి, కరెంట్, మౌళిక వసతులను కల్పి, తాము నివాసం ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతు స్దానిక ఎంఆర్‌ఓకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమములో లబ్దిదారులు చేగురి సుధాకర్, కొత్త సత్యం, ఒరిగె శంకర్, కాలేవారు శివకుమార్, భామిని మంజుల, శ్రీదేవి, రేవతి, బద్రి, అజర్ తదితరులు పాల్గోన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ రవి పై చర్యలు తీసుకోవాలి

## గత సంవత్సరం పెండింగ్ బిల్లులు చెల్లించాలని విన్నపం

## గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌కు 150 మంది గ్రామస్తులు వినతిపత్రం అందజేత

## కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన గ్రామస్తులు



చివ్వెంల మేజర్ న్యూస్ః మండల పరిధిలోని బండమీది చందుపట్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని గ్రీవెన్స్‌డేలో జిల్లా కలెక్టర్ వెంకట్రావుకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లని వారికి హాజర్లు వేసి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్, మేల నెలలో పనిచేసిన వారికి డబ్బులు చెల్లించడం లేదన్నారు. పని చేసిన వారికి పే స్లిప్పులు ఇవ్వడం లేదని ఫిల్డ్ అసిస్టెంట్ రవిని అడిగితే నేనుఇవ్వను మీరు ఏం చేస్తారో చేసుకోండని బెదిరిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకోచ్చారు. 200 మందికి పైగా కూలీలు పని కావాలని దరఖాస్తు పెట్నిట ఏవో కారణాలు చూపి పని కల్పించకుండా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైదరాబాద్, హుజూర్‌నగర్ వలస వెళ్లిన వారు గ్రామంలో ఉండి పనికి వెళ్లని వారికి గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి హాజర్లు వేసి ప్రభుత్వ సొమ్మును కాజేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. లేని వారికి హాజర్లు వేయడంతో పనికి వెళ్లిన వారికి రోజు కూలీ 120 రూపాయలు మాత్రమే వేసి మాకు అన్యాయం చేశారని ఇప్పుడు పని కల్పించమని అడిగితే ఎస్టిమేట్ లేదు పని లేదని చెబుతున్రాని గ్రామంలో లేని వారికి హాజర్లు వేయడంతో ఇప్పుడు తమకు పనిలేకుండా పోయిందని కలెక్టర్ ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు. దీంతో డిఆర్‌డిఎ పిడి మధుసూదన రాజు వారి వద్దకు చేరుకొని రెండు రోజుల్లో పూర్తి విచారణ చేసి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అనంతుల యల్లమ్మ కొండేటి ఉపేందర్, సునీల్, అభిమల్ల వెంకన్న, రేణుక, సునీత, లక్ష్మీ , జానమ్మ, వినోద, మైసమ్మ, యల్లమ్మ, లలిత, వెంకటమ్మ, గుర్వమ్మ, చిన్న యల్లమ్మ, గుద్దేటి వెంకటమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# శ్రీ శ్లోక స్కూల్ విద్యాసంస్థ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జైవీర్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో ప్రారంభించిన శ్రీ శ్లోక విద్యాసంస్థ ప్రారంభోత్సవ వేడుకల్లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడింది. వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ ప్రాంతంలో మంచి టెక్నాలజీతో విద్యను అందించడానికి ముందుకు వచ్చిన శ్రీ శ్లోక యజమాన్యాన్ని అభినందించారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ భవిష్యత్తులో పేద విద్యార్థులను కూడా ఆదుకోవాల్సిందిగా విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ చైర్మన్ అనుపమ నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, మండల్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఫ్లోర్ లీడర్ చంద్ర రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్, పాఠశాల చైర్మన్ కుకుడాల ఆంజనేయులు డైరెక్టర్స్ గుజ్జరి నవీన్, కుకుడాల సంతోష్, చెరుకు నవీన్ కుమార్, కుకుడాల నరేష్, ప్రిన్సిపల్ సిద్ధికి తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 31,77,476.

# ఘనంగా బాలకృష్ణ, ఎల్.వి.యాదవ్ జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు బెస్త ఆధ్వర్యంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్‌ల జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ, చలనచిత్ర రంగంలో, రాజకీయ రంగంలో ఎన్‌టిఆర్ వారసులుగా రాణిస్తున్నారని అలాగే రాజకీయాల్లో కూడా నారా చంద్రబాబు నాయుడుకి చేదోడు వాదోడుగా ఉండి పార్టీ బలోపేతం కోసం తెలుగు ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బాలకృష్ణ ఐతేమి నల్గొండ ఇంచార్జిగ నేను ఐన తెలుగుదేశం పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో తెలుగుప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అధేవిధంగ నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ బసవతారకం ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవ చేస్తూ ఎన్.టి.ఆర్. ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని, నందమూరి బాలకృష్ణ, ఎల్.వి.యాదవ్‌లు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులూ ఎం.కె.ఐ.సిద్ధిక్, మహేశ్వరం గోపాల్, బొంత రమేష్, గంగాధర్ స్వరాజ్, కాంచనాపల్లి క్రాంతి కుమార్, ఆరేళ్ళ కొండల్, భూతం వెంకటయ్య, ఐతరాజు జానయ్య, జనార్దన్ రెడ్డి, మంగిలిపల్లి వెంకటేశం, బొంత అనిత, అండెం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగంటి యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఓరుగంటి యాదయ్య తల్లి ఓరుగంటి నర్సమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినధి. ఈ విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పరామర్శించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, ఎంపీపీ కొండూరు.భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ముచర్ల గిరి, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# బిజెపి కేంద్ర మంత్రులను ఘనంగా సన్మానించిన పడమటి జగన్‌మోహన్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఢీల్లీలో బిజెపి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ నుండి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి గన్ మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో వారి వారి నివాసాలలో ఘనంగా సన్మానించి నారు. ఈ సన్మాన కార్యక్రమములో గోలి మధుసుధన్‌రెడ్డి, నాయకులు పాపయ్యగౌడ్, నర్సింహరెడ్డి, మైపాల్, పిట్టల శీను, రాములు, లింగస్వామి తదితరులు పాల్గోన్నారు.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా నేరేడుగొమ్ము మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరమత్తు పనులను పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, వారితో పాటు మండల ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, పిఏసియస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, గోవర్ధన్, మాజీ సర్పంచ్ పాప నాయక్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఏ మోడల్ హైస్కూల్ ప్రారంభం

## ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎం ఎస్ కళాశాల రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఎంఏ మోడల్ హైస్కూల్‌ను ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ ఖాదిరి సాహెబ్ రషాదీ, షమ్మి, మౌలానా అతహర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్ డిజిటల్స్ ఫ్లెక్సీ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ డిజిటల్స్ ఫ్లెక్సీ షాప్‌ను ప్రారంభించారు. షాపు యజమాని ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల అధ్యక్షుడు నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.